# November - 2022

epaper.eenadu.net

Main Edition | CHITTOOR

తాజా ...ock Market: 9 నెలల గరిష్ఠా...

## ప్రశ్న జవాబు

**ప్రశ్న:** వేరుసెనగలో ఎరువుల యాజమాన్యం ఈ రబీ సాగుకు తెలపగలరు?

**- చంద్రశేఖర్, రైతు, ఏర్పేడు**

**జవాబు:** ఎకరానికి 100 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 33 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ చివరి దుక్కిలో వేయాలి. అలాగే 18 కిలోల యూరియాను విత్తనం విత్తే సమయంలో, 9 కిలోల యూరియాను 30 రోజుల తర్వాత తొలి దశలో వేసుకోవాలి. ఎకరాకు 200 కిలోల జిప్సమ్‌ను తాతి పూత దశలో వేసుకోవాలి.

**- డాక్టర్ దివ్య, శాస్త్రవేత్త**

ఈనాడు
epaper.eenadu.net

# ప్రకృతి వ్యవసాయం.. రైతుకు ఆదాయం

లింగాకార బుట్టలతో చీడపీడల నివారణ

రైతేరాజు

రామచంద్రాపురం: వ్యవసాయ రంగంలో నాడు ఆకులు, ఆవు పేడ దిబ్బ ఎరువులను వాడి పంటలను సాగు చేశారు. అలా పండించిన పంటలను ఆహారంగా తీసుకుంటే నూరేళ్లు ఆరోగ్యంగా జీవించేవారు. నేడు ఆ పద్ధతులకు స్వస్తిపలికి రసాయనిక ఎరువులతో పంటలను సాగు చేసి అధిక వ్యయాలతో నష్టాల పాలవుతున్నారు. అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఈ క్రమంలో రైతులు ఆలస్యంగా మేల్కొని మళ్లీ ప్రకృతి వ్యవసాయ పద్ధతులవైపు మొగ్గు చూపుతున్నారు. తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధిస్తున్నారు.

మండలంలోని కమ్మకండ్రిగ పంచాయతీ మిట్టూరు గ్రామానికి చెందిన కొడవటికంటి పురుషోత్తమనాయుడు ప్రకృతి వ్యవసాయానికి శ్రీకారం చుట్టారు. 2016 నుంచి తనకున్న మూడు ఎకరాల్లో తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. శ్రీనివాసులు, డాక్టర్ దివ్య సూచనలతో ముందుకు సాగుతున్నారు. ఘన, ద్రవ, జీవామృతాలు అగ్ని అస్త్రం, నేమాస్త్రం వంటి కషాయాలను వినియోగిస్తూ పంటలను పురుగుల నుంచి కాపాడుకుంటున్నారు. పసుపు, నీలి రంగుల అట్టలు, లింగాకార బుట్టలను వినియోగిస్తున్నారు. వరి, వేరుసెనగ, కొబ్బరితో పాటు పలు రకాల అంతర పంటలను పండిస్తున్నారు.



### ఆరోగ్యానికి రక్ష

మంచి ఆరోగ్యాన్ని పొందాలంటే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా వీలవుతుంది. తక్కువ ఖర్చు, అధిక దిగుబడి రావడం ఆనందంగా ఉంది. పలువురిని ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాను.

**- కొడవడికంటి పురుషోత్తంనాయుడు, రైతు**



| ఖర్చులు రూ॥ల్లో | జీవామృతం తయారీకి | దుక్కులు దున్న డానికి | విత్తన కాయలు | విత్తటానికి డ్రమ్ ద్వారా | తప్పకాలకు /కలుపు తీయటానికి | కషాయాల పిచికారీకి | పంట నూర్పిడికి | మొత్తం ఖర్చు | నికర ఆదాయం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| వరి | 600 | 1,250 | 500 | - | 2,500 | సొంతంగా | 2,400 | 7,250 | 27,250 |
| వేరుసెనగ | 1000 | 4,500 | 16,000 | 1,500 | 10,000 | సొంతంగా | 19,000 | 52,000 | 1,02,500 |

Date : 15/11/2022 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 06

epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

## పురుషోత్తం నాయుడికి రైతు నేస్తం అవార్డు



వెంకయ్య నాయుడు నుంచి అవార్డు అందుకుంటున్న పురుషోత్తం

రేణిగుంట, నవంబరు 20: రాస్ కృషి విజ్ఞాన కేంద్రం దత్తత రైతు పురుషోత్తం నాయుడు వ్యవసాయ రంగంలో ప్రతిష్ఠాత్మకమైన రైతు నేస్తం అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో స్వర్ణభారత్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన రైతు నేస్తం వ్యవసాయ పత్రిక వార్షికోత్సవంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా పురుషోత్తం నాయుడు అవార్డు స్వీకరించారు. రామచంద్రాపురం మండలం మిట్టూరు గ్రామానికి చెందిన పురుషోత్తం నాయుడు వ్యవసాయ రంగంలో డ్రమ్ సీడర్ పద్ధతిలో వరిసాగు, వేరుశనగలో నూతన రకాల సాగు, విత్తనోత్పత్తి, సూక్ష్మసాగు నీటి పద్ధతులు, బయోగ్యాస్ ఉత్పత్తి, వినియోగం, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించి ఇతర రైతులకు ఆదర్శంగా నిలవడంతో ఈ పురస్కారం అందించినట్లు కేవీకే సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. పురస్కార గ్రహీతను రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, రైతునేస్తం ఎడిటర్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ జానకీరాం, నార్మ్ డైరెక్టరు సీహెచ్ శ్రీనివాసరావు, నాబార్డు మాజీ చైర్మన్ చింతల గోవిందరాజులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

## పురుగు తెగుళ్ళకు జీవ సంబంధిత మందులను వినియోగించాలి : డాక్టర్ శ్రీనివాసులు

**రేణిగుంట నవంబర్ 19 (ప్రభ న్యూస్):** మిరపలో పురుగు తెగుళ్ళ ఉనికిని సకాలంలో గుర్తించి వాటి నివారణకు సరైన జీవ సంబందిత మందులను వినియోగించాలని రాస్ కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి కార్యాలయంలో మిరప సాగులో చేపట్టవలసిన సమగ్ర సస్య రక్షణ పద్దతులపై శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా. ఎస్ శ్రీనివాసులు, శాస్త్రవేత్త సుధాకర్ లు మాట్లాడుతూ మిరపలో పురుగు తెగుళ్ళ ఉనికిని సకాలంలో గుర్తించి వాటి నివారణకు సరైన జీవ సంబందిత మందులను వినియోగించాలి. దీనివలన క్రిమి కీటక నాశక మందుల పిచికారీలను తగ్గించుకొని సాగు ఖర్చును ఆదా చేయటంతో పాటు మంచి నాణ్యమైన ఆరోగ్యకర పంట దిగుబడులను పొందవచ్చని తెలిపారు. పురుగు ఉనికిని కనుగొనేందుకు జిగురు అట్టలు లింగాకార్షక బుట్టలను ఏర్పరచి వాటి తీవ్రతను నియంత్రించుకోవటం కూడా సమగ్ర సస్యరక్షణలో భాగం అని అన్నారు. అనంతరం ప్రధర్శనా క్షేత్రాల నిర్వహణ నిమిత్తం వడమాలపేట మండలం, చింతకాల్వ, కాయం పేట, పత్తి పుత్తూరు మరియు కాయం గ్రామాలకు చెందిన 25 మంది మిరప రైతులకు జిగురు అట్టలు లింగాకార్షక బుట్టలు, వేప నూనె మరియు జీవ సంబందిత మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె హెడ్ డా. ఎస్.శ్రీనివాసులు, ఉద్యాన శాస్త్రవేత్త, సుధాకర్, విస్తరణ శాస్త్రవేత్త టి. రాము కుమార్ మరియు 25 మంది రైతులు పాల్గొన్నారు.



మందులను అందజేస్తున్న డాక్టర్ శ్రీనివాసులు

Date: 20/11/2022, Edition: Chittoor, Page: 15
Source : https://epaper.prabhanews.com/

epaper.vaartha.com

వార్త

# ...తు బాంధవుడు ఆచార్య ఎన్‌జీ రంగా - డాక్టర్ శ్రీనివాసులు

రేణిగుంట, నవంబరు 7 ప్రభాతవార్త:



ఆచార్య ఎన్‌జీ రంగా రైతు బంధువుడని రాస్ కృ... విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హె... శ్రీనివాసులు అన్నారు. రేణిగుంట మండల కరకంబాడి పంచాయతీ చైతన్యపురం రాజ్ కృ... విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఆచార్య ఎన్‌జీ రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక ద్వా... శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోఎంపి ...న షెడ్యూల్ కులాల రైతులకు పంట సాగులో మెలుకువలు దిగుబడులపై అవగాహన కల్పించారు ...ఇచ్చిన వారిలో కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవనాధికారి దశరథరామిరెడ్డి ...్యానవన శాస్త్రవేత్త సుధాకర్, న్యూ ఢిల్లీకి చెందిన డ్రోన్ పైలెట్ కల్యాణ్ తదితరులు ఉన్నారు.

epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# వేరుశనగ విత్తనాల పంపిణీ



వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు

రేణిగుంట, నవంబరు 29: రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వడమాలపేట మండలం పట్టిపుత్తూరు, చింతకాల్వ, కాయం గ్రామాల రైతులకు వేరుశనగ విత్తనాలను సీనియర్ శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, అటారి, ప్రసాద్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలని కోరారు. పురుగు మందుల వాడకం తగ్గించుకుని సస్యరక్షణ చర్యలను పాటించాలని సూచించారు. డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాస్ రైతుల కోసం చేస్తున్న సేవలను వివరించారు. కొత్తగా విడుదలైన వేరుశనగ విత్తనాల రకాలు, దిగుబడి సామర్థ్యం, కలుపు నివారణ, ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీలత, పద్మజ, సుధాకర్, దివ్య, రాంకుమార్ పాల్గొన్నారు.

epaper.sakshi.com

సాక్షి

# కేవీకేను సందర్శించిన తమిళనాడు రైతులు



కేవీకే ప్రదర్శన క్షేత్రంలో తమిళనాడు రైతులు

**రేణిగుంట:** మండలంలోని కరకంబాడి పంచాయతీ వనస్థలిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని మంగళవారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన రైతులు సందర్శించారు. రామనాథపురం, మైలాడుదురై జిల్లాల నుంచి ఆత్మ సహకారంతో 40మంది రైతులు కేవీకేను సందర్శించి ఇక్కడి వ్యవసాయ విధానాలను పరిశీలించారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు జిల్లాలో రైతుల అభ్యున్నతికి కేవీకే నిర్వహిస్తున్న కార్యక్రమాలు, నూతన వంగడాల ఆవిష్కరణ గురించి వివరించారు. సుస్థిర లాభసాటి వ్యవసాయం కోసం మట్టి నమూనా, భూసార ఆధారిత ఎరువుల వాడకం, సమగ్ర రక్షణ, సమగ్ర వ్యవసాయం, నేల, నీటి సంరక్షణ, సేంద్రియ పంటల ఆవశ్యకతను గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం కేవీకేలోని సేంద్రియ వరి ప్రదర్శన క్షేత్రం, పెసర, కంది విత్తనోత్పత్తి క్షేత్రం, ఆయుర్వేద ఔషధ మొక్కల నిలయం, మట్టి నమూనాల పరీక్ష కేంద్రం, వర్మీ కంపోస్ట్ తయారీ, పుట్టగొడుగుల పెంపకం, బంతి, నంపంగి, కూరగాయ పంటల సాగు..ఇత్యాది ప్రదర్శన క్షేత్రాలను రైతులు సందర్శించారు. కేవీకే శాస్త్రవేత్తలు శ్రీలత, పద్మజ, సుధాకర్, దివ్య, రాముకుమార్, ఆత్మ ప్రతినిధులు మునస్వామి, అరవిందన్ తదితరులు పాల్గొన్నారు.

epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల్లో తమిళనాడు రైతులు



ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న రైతులు

తిరుచానూరు, నవంబరు 17: తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను తమిళనాడు రాష్ట్రం రామనాథపురం జిల్లా రైతులు గురువారం సందర్శించారు. రాస్ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు, రైతు అయ్యన్న నాయుడు ప్రకృతి వ్యవసాయం గురించి తమిళనాడు రైతులు వివరించారు.

epaper.sakshi.com

సాక్షి

# రైతులకు మినుము విత్తనాల పంపిణీ



మినుము విత్తనాలను పంపిణీ చేస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

**పిచ్చాటూరు:** కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం సాధనిక రైతు భరోసా కేంద్రంలో రైతులకు మినుము విత్తనాలను వ్యవసాయాధికారులు పంపిణీ చేశారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎకరాకు టీబీజీ-104 రకం మినుము 70 నుంచి 75 రోజుల్లో పంట చేతికొస్తుందని, 8-10 క్వింటాళ్ల దిగుబడినిస్తుందన్నారు. ఈ రకం పల్లాకు తెగుళ్లను తట్టుకుంటుందన్నారు. పంట సమయంలో పాటించవలసిన విత్తనశుద్ధి, కలుపు యాజమాన్యం, మినుము పంటలో రకాలు, జీవన ఎరువులు, మినుము పంటను ఆశించే పురుగులు, తెగుళ్లు, వాటి నివారణ, ఎరువుల యాజమాన్యం ..ఇత్యాది అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. సిద్ధిరాజుకండ్రిగ, చెంచురాజుకండ్రిగ గ్రామాలకు చెందిన 40 మంది రైతులకు టీబీజీ-104 రకం విత్తనంతో పాటు కలుపు మందును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు కేజీ రోస్ రెడ్డి, స్వప్న, వ్యవయాధికారి సంజీవ రెడ్డి, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

epaper.sakshi.com

సాక్షి

# ఎన్‌జీ రంగా సేవలు చిరస్మరణీయం

**రేణిగుంట:** వ్యవసాయ రంగానికి ఆచార్య ఎన్‌జీ రంగా చేసిన సేవలు చిరస్మరణీయమని తిరుపతి జిల్లా ఉద్యాన వనాధికారి దశరథరామిరెడ్డి అన్నారు. మండలంలోని కరకంబాడి పంచాయతీ వనస్థలిలో ఉన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఎన్‌జీ రంగా 122వ జయంతి వేడుకలు కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా దశరథరామిరెడ్డి హాజరై ఆవరణలోని ఉన్న ఎన్‌జీ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బెంగళూరులోని భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ సహకారంతో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. బెంగళూరు భారత ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్, డ్రోన్ పైలట్ కల్యాణ్, కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, శ్రీలత, రాముకుమార్ పాల్గొన్నారు.